క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఆగస్టు 1న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. ఎక్సైజ్ కాలనీ, సుబేదారి పోలీస్ స్టేషన్, కేఎల్ఎన్ రెడ్డి కాలనీ, రెవెన్యూ కాలనీ ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

6న అలీఖాన్ ప్రథమ వర్ధంతి



ఖిలా వరంగల్: ఈనెల 6న వరంగల్ క్రిస్టియన్ కాలనీ, తెలంగాణ జంక్షన్ వద్ద నిర్వహించనున్న ఉర్దూ దినపత్రిక ఎడిటర్ జహిరుద్దీన్ అలీఖాన్ ప్రథమ వర్ధంతి, చుండూరు దళిత మృతవీరుల 33వ వర్ధంతి యాదిసభను విజయవంతం చేయాలని సామాజిక ప్రజాకవుల కళాకారుల స్మారక కమిటీ రాష్ట్ర కన్వీనర్ గద్దం శరత్, ధర్మ సమాజ పార్టీ జిల్లా కమిటీ అధ్యక్షుడు కేడల ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈమేరకు వరంగల్ శంభునిపేట జంక్షన్‌లో నాయకుడు కుమారస్వామి అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో యాదిసభ కరపత్రాలను ఆవిష్కరించారు.

దివ్యాంగులకు క్షమాపణ చెప్పాలి

నయీంనగర్: దివ్యాంగులపై ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని దివ్యాంగ సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఉమ్మడి రాష్ట్ర దివ్యాంగుల సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కంప వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్షమాపణ చెప్పకుంటే దివ్యాంగులంతా ఏకమై తెలుగు రాష్ట్రాల్లో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఎండీ.ఖాజా అలీ, ఎస్.వేణుగోపాల్ పాల్గొన్నారు.

అధ్యాపకురాలికి అభినందన



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ కోఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ విభాగం ఒప్పంద అధ్యాపకురాలు దాసరి శైలజ.. మద్రాస్ ఐఐటీ నుంచి ప్రశంసపత్రం అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విశాల మహేందర్ తెలిపారు. భారత ప్రభుత్వ మానవ వనరుల మంత్రిత్వ శాఖ, దేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటీల ఆధ్వర్యంలో స్వయం పోర్టల్ ద్వారా నేషనల్ ప్రోగ్రాం ఇన్ టెక్నాలజీ ఎన్‌హ్యాన్స్‌డ్ లెర్నింగ్ న్యాప్టెల్ ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్న 13 ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులను శైలజ పూర్తి చేశారని తెలిపారు. ఈ మేరకు ఆమెను కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి, ఆ విభాగం అధిపతి డాక్టర్ భిక్షాలు, తదితరులు బుధవారం అభినందించారు.

ఘనంగా మైసమ్మ బోనాలు

ఖిలా వరంగల్: వరంగల్ 40వ డివిజన్ ఉర్సు కరీమాబాద్ డీకే.నగర్‌లో మైసమ్మ బోనాలను స్థానికులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మహిళలు అమ్మవారికి నైవేద్యంగా పరమాన్నాన్ని సమర్పించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై బోనమెత్తారు. కార్పొరేటర్ మరుపల్లి రవి, పూజారి విజయ్, సందీప్, కుడా మాజీ డైరెక్టర్ మోడెం ప్రవీణ్ పాల్గొన్నారు.

జీఎంహెచ్‌లో పండ్ల పంపిణీ



హన్మకొండ చౌరస్తా: రోటరీ క్లబ్ ఆఫ్ హనుమకొండ ఆధ్వర్యంలో హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలోని బాలింతలు, గర్భిణులకు బుధవారం పండ్లు పంపిణీ చేశారు. మాతా, శిశు ఆరోగ్య పోషణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో జీఎంహెచ్ ఆర్ఎంఓ డాక్టర్ అంబరీష్, క్లబ్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, సభ్యులు విజయ్‌కుమార్, రాజారెడ్డి, రవీందర్‌రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

తీజ్‌కు జాతీయ హోదా కల్పించాలి

కాజీపేట: బంజారా, లంబాడీ సంస్కృతి, సంప్రదాయాన్ని చాటి చెప్పే పండుగల్లో అతి ముఖ్యమైన తీజ్ పండుగను జాతీయ పండుగగా ప్రకటించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర నాయకుడు ప్రొఫెసర్ డాక్టర్ సీతారాం నాయక్ అన్నారు. కాజీపేట 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలోని తన స్వగృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంత్ సేవాలాల్ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ప్రతిష్ఠించాలన్నారు.

ఎంఈఓపై చర్య తీసుకోవాలి

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండల విద్యాశాఖాధికారి రామకృష్ణరాజుపై చర్యలు తీసుకోవాలని ఏబీఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నాగుల పవన్‌కల్యాణ్ కోరారు. ఈమేరకు జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్‌హైకి బుధవారం ఫిర్యాదు చేశారు.

నిండుకుండలా ఊర చెరువు



నీటితో కళకళలాడుతున్న ఊర చెరువు



మత్తడి వద్ద సందడి చేస్తున్న స్థానికులు (ఫైల్)

ఆనందం వ్యక్తం చేస్తున్న ఆయకట్టు రైతులు

కాజీపేట: మండలంలోని సోమిడి శివారులో ఉన్న ఊరచెరువు ఇటీవల కురిసిన వర్షాలతో నిండుకుండలా మారి మత్తడి పొంగిపొర్లుతోంది. ధర్మసాగర్, కాజీపేట మండలాల్లోని గ్రామాల నుంచి వచ్చే వరద నీరు పరికికుంటలోకి వచ్చి సహజసిద్ధంగా ఏర్పడిన కాల్వల ద్వారా సోమిడి చెరువులోకి వరద నీరు చేరుతోంది. దాదాపు 200 ఎకరాలకు పైగా విస్తీర్ణంతో ఉన్న ఊరచెరువు కింద 100 ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ చెరువు నిండినప్పుడు రెండు పంటలు పండుతాయని ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సీకేఎం ఆస్పత్రి సమస్యలు పరిష్కరించాలి

కాశీబుగ్గ సెంటర్: వరంగల్‌లోని సీకేఎం మహిళా ప్రసూతి దవాఖానలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఐద్వా వరంగల్ జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల కోరారు. ఈమేరకు కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ సత్యశారదాదేవిని బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రత్నమాల మాట్లాడుతూ ఉత్తర తెలంగాణలో అతిపెద్దదైన సీకేఎం ప్రసూతి ఆస్పత్రిలో సౌకర్యాలు లేక గర్భిణులు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మహిళా నాయకులు టి.భవాని, ఎన్.రేణుక, బి.సంగీత, ఎండి.బేగం పాల్గొన్నారు.

ఎఫ్‌టీఎల్ నుంచి రెసిడెన్షియల్ జోన్‌గా మార్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్

వరంగల్ చౌరస్తా: వరంగల్ హంటర్‌రోడ్డు భద్రకాళి ట్యాంక్ బండ్ ప్రాంతాన్ని ఎఫ్‌టీఎల్ జోన్ నుంచి రెసిడెన్షియల్ యూజ్ జోన్‌గా మార్చాలని భద్రకాళి బండ్ ఏరియా అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మర్రి రవీందర్ విజ్ఞప్తి చేశారు. వరంగల్ 28వ డివిజన్ బృందావన కాలనీలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్, గ్రేటర్‌గా అప్‌గ్రేడ్ దశల్లో ఇళ్లకు అనుమతులు తీసుకున్నట్లు వివరించారు. ప్రత్యేకంగా భద్రకాళి చెరువుపై హైకోర్టును రిటైర్డ్ ప్రొఫెసర్ పాండు రంగారావు ఆశ్రయించడం సరికాదన్నారు. బల్దియా అధికారులు ఏడు రోజులతో కూడిన నోటీసు ఇవ్వడంపై ఇళ్ల యజమానులు, పేదలు మానసికంగా కృంగిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 1971లో మాస్టర్ ప్లాన్‌లో భద్రకాళి ట్యాంక్ ఫోర్‌షోర్ బండ్‌గా ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. 36 మంది పేదలకు ఆనాటి టీడీపీ ప్రభుత్వం ఇళ్లపట్టాలు ఇచ్చిందని, 1997లో అప్పటి కమిషనర్ స్థానికుల నుంచి రూ.3వేల చొప్పున డబ్బులు వసూలు చేసి బండ్ నిర్మించారని గుర్తుచేశారు. భద్రకాళి ట్యాంక్ బండ్ ఏరియా అభివృద్ధి కమిటీ ప్రతినిధులు మల్లికార్జున్, సాధనానందం, సాయిలు, శ్రీనాథ్ జలేందర్, ప్రభాకర్, సంజీవాచారి, కాలనీవాసులు పాల్గొన్నారు.

పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి



నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న అతిథులు



నోట్‌బుక్స్ అందజేస్తున్న పరశురాములు

హసన్‌పర్తి: విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య సూచించారు. నగరంలోని గోపాలపురం ప్రాథమికోన్నత పాఠశాలలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, విద్యారణ్యపురం ఆధ్వర్యంలో నోట్‌బుక్స్‌ను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివితే ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్, అసోసియేషన్ అధ్యక్షుడు దామెర నర్సయ్య, ఓరుగల్లు రక్షణ సమితి అధ్యక్షుడు దామోదర్, అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, సంస్థ కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

ఖిలా వరంగల్: వరంగల్ శంభునిపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. హెచ్‌ఎం శారదాబాయి అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశానికి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మాజీ చైర్మన్ మండల పరశురాములు హాజరై విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు.

సంక్షిప్తంగా

రైల్వే సీనియర్ డీఎంఈకి సన్మానం

కాజీపేట రూరల్: కాజీపేట డీజిల్ లోకోషెడ్ సీనియర్ డీఎంఈగా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకటకుమార్‌ను దక్షిణ మధ్య రైల్వే కార్మిక్ సంఘ్ (డీఎంఆర్‌కేఎస్) నాయకులు బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో డీఎంఆర్‌కేఎస్ దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.మోతీలాల్, డీజిల్‌బ్రాంచీ ప్రెసిడెంట్ ఈశ్వర్, సెక్రటరీ భిక్షపతి, చైర్మన్ ఆర్.రామదాస్, అసిస్టెంట్ సెక్రటరీలు ముత్యాలు, ఆర్.మహాదేవి, అలీ, సలీమ్, ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలి

కాజీపేట: కాజీపేట మండలం కడిపికొండ గ్రామ శివారులోని 46వ సర్వే నంబర్‌లోని ప్రభుత్వ స్థలాన్ని కబ్జాదారుల చెర నుంచి కాపాడాలని మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం కోరారు. కాజీపేట పట్టణంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మీడియా పాయింట్ ప్రతిపాదిత స్థలంతో పాటు గతంలో నిలువనీడ లేని నిరుపేదలకు పట్టాలు ఇచ్చిన స్థలంపై కొంతమంది కన్నేసి తప్పుడు కాగితాల సృష్టించి ఆక్రమించడానికి చేస్తున్న ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు.

శ్మశాన వాటిక పనుల పరిశీలన

హన్మకొండ అర్బన్: నగరంలోని వడ్డెపల్లిలోని శ్మశాన వాటిక పనులను స్థానిక కార్పొరేటర్ దాస్యం అభినవ్‌భాస్కర్ బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో 58వ డివిజన్ కార్పొరేటర్ ఇమ్మడి రాజులోహిత, 56వ డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్, బీజేపీ జిల్లా ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ అశోక్, రామరాజు, డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, నాయకులు శ్రీకాంత్, నరేష్, మల్లేశం, యువమోర్చా అధ్యక్షుడు కటకం బాబీ, ఓబీసీ సెల్ అధ్యక్షులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్పీడీసీఎల్ డైరెక్టర్‌కు మాతృ వియోగం

హన్మకొండ: టీజీ ఎన్పీడీసీఎల్ ఇన్‌చార్జ్ డైరెక్టర్ (ఫైనాన్స్) వంటేరు తిరుపతి రెడ్డి తల్లి లక్ష్మీనర్సమ్మ (84) కన్నుమూశారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కాచారంలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. తిరుపతిరెడ్డిని ఎన్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, ఇన్‌చార్జ్ డైరెక్టర్లు, సీజీఎంలు, జీఎంలు, ఎస్ఈలు, నాయకులు పరామర్శించారు.

రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

కాశిబుగ్గ: వరంగల్ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాం -1 పార్సెల్ కార్యాలయంలో సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. జీఆర్పీ సీఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం 50 – 55 ఏళ్ల మధ్య వయస్సు గల వ్యక్తి మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపరిచినట్లు పేర్కొన్నారు. వివరాలకు 94403 61941, 87126 58585 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

గంజాయి పట్టివేత

ఖిలా వరంగల్: గంజాయిని విక్రయించేందుకు తీసుకెళ్తూ ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 960 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ మల్లయ్య తెలిపారు. వరంగల్ కాశికుంట చెందిన సమీర్, ఉర్సు కరీమాబాద్ సిద్ధార్థనగర్‌కు చెందిన కోల ప్రవీణ్ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వివరించారు.

ద్విచక్రవాహనం చోరీ

మడికొండ: కాజీపేట మండలం బోడగుట్ట ప్రాంతానికి చెందిన లెంక చిరంజీవి.. తన ద్విచక్ర వాహనం ఆదివారం రాత్రి ఇంటి ముందు పార్కు చేశాడు. సోమవారం ఉదయం బైక్ కనిపించకపోవడంతో బాధితుడు మడికొండ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశాడు.

ఆటో – బైక్ ఢీ.. ఒకరికి గాయాలు

ఖిలా వరంగల్: స్కూల్ విద్యార్థులను తరలించే ఓ ఆటో రిక్షాను బైక్ ఢీకొట్టడంతో ఓ వ్యక్తి తీవ్రగాయాలు, మిగతా విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడిన సంఘటన బుధవారం ఉదయం వరంగల్ – ఖమ్మం జాతీయ రహదారిపై చోటు చేసుకుంది.

ఇంటర్‌లో ప్రవేశాల గడువు పొడిగించాలి

విద్యారణ్యపురి: ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు గడువు పొడిగించాలని ఏబీఎస్ఎఫ్ నాయకులు కోరారు. ఈమేరకు హనుమకొండ డీఐఈఓ గోపాల్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొట్ల నరేష్, నాయకులు ప్రశాంత్, భూషణ్ నాగరాజు, కృష్ణాకర్, చరణ్, కార్తీక్, ప్రమోద్, రఘు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తీజ్ ఉత్సవాలు ప్రారంభం

మామునూరు: రంగశాయిపేటలోని వినాయక కాలనీలో తీజ్ ఉత్సవ కమిటీ బాధ్యులు గుగులోతు భద్రు నాయక్, రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి.

పట్టుదలతో చదవాలి



హన్మకొండ అర్బన్: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఉజ్వల భవిష్యత్ సొంతమవుతుందని హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. క్రెడిట్ ఎక్సెస్ గ్రామీణ్ లిమిటెడ్ కంపెనీ కార్పొరేషన్ రెస్పాన్సిబిలిటీ ప్రోగ్రాంలో భాగంగా ఈ విద్యా సంవత్సరం జిల్లాలో 10వ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేశారు. ఈమేరకు ఆ విద్యార్థుల ఇంటర్మీడియేట్ చదువు కోసం రూ.15 వేల చొప్పున స్కాలర్‌షిప్‌లను వారి బ్యాంకు ఖాతాల్లో సంస్థ ప్రతినిధులు డిపాజిట్ చేశారు. స్కాలర్‌షిప్‌కు ఎంపికైన భువన శృతి, సహ్రస‌ను వెంకట్‌రెడ్డి అభినందించారు. కంపెనీ రీజినల్ మేనేజర్ వి.చంద్రశేఖర్, నరేష్‌రెడ్డి, జనార్దన్‌రావు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థికి ఆర్థికసాయం



రామన్నపేట: రంగశాయిపేటకు చెందిన దుద్ది వెంకటేశ్వర్లు – శిరీష దంపతుల కుమార్తె గాయత్రి ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ చదువుతోంది. ఈమేరకు వైద్యవిద్య ఖర్చుల నిమిత్తం రూ.25 వేల ఆర్థిక సాయం, పుస్తకాలను ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ప్రతినిధులు బుధవారం అందజేశారు. ఐవీఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు గట్టు మహేష్‌బాబు, అధ్యక్షుడు పుల్లూరి మధు సహకారంతో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐవీఎఫ్ మహిళా విభాగం అధ్యక్షురాలు వల్లాల శైలజ, గుమ్మడవెల్లి సురేష్, మంచాల విజయ్‌కుమార్, వల్లాల నాగేశ్వరరావు, బొమ్మినేని మనోహర్ రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

నియామకం, ఎన్నిక



నమిండ్ల రవీందర్

హసన్‌పర్తి: అంబేడ్కర్ సంఘం హనుమకొండ జిల్లా కన్వీనర్‌గా హసన్‌పర్తి మండలం కోమటిపల్లికి చెందిన నమిండ్ల రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నగరంలో బుధవారం జరిగిన ఎన్నికల్లో రవీందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సంఘం పటిష్టతకు కృషిచేస్తానని, తన నియామకానికి సహకరించిన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి సదానందం, ఉపాధ్యక్షుడు చేరాలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడిగా మోహన్‌రావు



హన్మకొండ చౌరస్తా: తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా దొడ్డ మోహన్‌రావు ఎన్నికయ్యారు. జిల్లాలోని 14మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారుల సమావేశం హనుమకొండలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మోహన్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సూర్యదేవర సదానందం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి వంగేటి అశోక్, ఉపాధ్యక్షుడు గౌరీశంకర్, నాయకులు దుబ్బ శ్రీనివాస్, గార్లపాటి శ్రీనివాస్, ఇమ్మడి శ్యామ్, సురేందర్, నాగబండి శివప్రసాద్ పాల్గొన్నారు.

మట్టెడ వారి సంఘం అధ్యక్షుడిగా సుమన్

హసన్‌పర్తి: మట్టెడ వారి సంఘం అధ్యక్షుడిగా సుమన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా ఎలియా బాబు, రామదాసు, ప్రధాన కార్యదర్శిగా శ్రీనాథ్, కార్యదర్శిగా దామోదర్, ఉపాధ్యక్షుడిగా ప్రమోద్, కోశాధికారిగా రాజేష్, కార్యవర్గ సభ్యులుగా యుగంధర్, రాజు, ప్రవీణ్, ఐలయ్య, వెంకన్న, సురేందర్, నరేష్ ఎన్నికయ్యారు.

మత్తు పదార్థాలతో జీవితం నాశనం



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్

హన్మకొండ అర్బన్: మత్తు పదార్థాలతో జీవితం నాశమవుతుందని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి తెలిపారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యూఎస్ఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా రూపొందించిన వాల్‌పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్, టౌన్ సెక్రటరీ బాలగోని రాకేష్, నాయకులు రాజేష్, శివ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఏసీపీ, నాయకులు

గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలి

హన్మకొండ: గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు, యువత భాగస్వాములు కావాలని హనుమకొండ ఏసీపీ కొత్త దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రూపొందించిన 'డ్రగ్స్ వద్దు – ఆరోగ్యమే ముద్దు' అనే పోస్టర్లను హనుమకొండ ఏసీపీ కార్యాలయంలో విడుదల చేశారు. డీవైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షుడు మంద సుచందర్, నాయకులు అనిల్, నవీన్ పాల్గొన్నారు.

కళాకారుల గౌరవ వేతనం పెంపుపై హర్షం



హన్మకొండ: సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న కళాకారులు



పాలాభిషేకం చేస్తున్న టీఎస్ఎస్ కళాకారులు

హన్మకొండ: కళాకారుల గౌరవ వేతనాన్ని రూ.31,868కి ప్రభుత్వం పెంచడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు చిత్రపటాలకు సాంస్కృతిక సారథి కళాకారులు బుధవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు షేక్ వాజిద్ హుస్సేన్, జీడీ సుధాకర్, దారా దేవేందర్, డాక్టర్ వెన్నెల శ్రీనాథ్, కొండ సారంగపాణి, బూడిద సురేందర్, ఇనుగుర్తి మధు, వాంకుడోతు రమేష్, మహమ్మద్ రజియా, గద్దం కళావతి, అంబాల జయ, బొంకూరి రాణి, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: పాటకు పట్టంకట్టిన ప్రజాపాలనకు పాలాభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సాంస్కృతిక సారథి (టీఎస్ఎస్) కళాకారులు తెలిపారు. తెలంగాణ సాంస్కృతి సారథి కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం పీఆర్సీ వర్తింపజేస్తూ వారి ఖాతాల్లో వేతనం జమచేసిన సందర్భంగా నగరంలోని గోపాలస్వామి గుడి సమీపంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు బుధవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో తాళ్ల సునీల్, జూపాక శివ, ఆనందం, రామంచ భరత్, యోచన, బాబు, రామనాథం, వెంకన్న, కుమరస్వామి, గణేష్, పరమేష్, శాలిని, విజయ, ఝాన్సీ, హరిత పాల్గొన్నారు.

సీతారామచంద్ర స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు

మడికొండ: మడికొండలోని మెట్టుగుట్టపై ఉన్న సీతారామచంద్ర స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 8గంటలకు భగవత్ప్రార్థన, విష్వక్సేన ఆరాధన, పంచగవ్య ఆరాధన, ప్రాశన, వాస్తుపూజ, హోమం, ఆకల్మశ హోమం, రక్షాబంధనం, దీక్షధారణ, నీరాజనం అనంతరం సాయంత్రం 6గంటలకు విష్వక్సేన ఆరాధన, పుణ్యాహం, మేదిని పూజ, అంకురార్పణ, ఆదివాసాంగ హోమం, నీరాజనం, కుంభసాధనం, ఆరాధనం, మొదలగు కార్యక్రమాలను నిర్వహించినట్లు ఈఓ శేషుభారతి వివరించారు. శివాలయ చైర్మన్ పైడిపాల రఘుచందర్, అర్చకులు పరాశరం విష్ణువర్ధనచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ, ధర్మకర్తలు రొడ్డ దయాకర్, దండిగం శ్రీనివాస్, బోగి కేదారి, బైరి రాజుగౌడ్, మాడిశెట్టి జ్ఞానేశ్వరి, వస్కుల ఉమ, సిబ్బంది పాల్గొన్నారు.



ఆలయంలో ప్రత్యేక పూజలో భక్తులు

ఉత్తర్వులు అమలు చేయాలి

హసన్‌పర్తి: రామారంలో ఇళ్ల నిర్మాణాల కూల్చివేతలో లోకాయుక్త ఇచ్చిన ఉత్తర్వులను కార్పొరేషన్ అధికారులు బుట్టదాఖలు చేశారని బాధితుడు తోట వీరస్వామి ఆరోపించారు. 55వ డివిజన్‌లోని రామారంలో తోట రామస్వామి, బానోతు చక్రు భవనాలు నిర్మించుకున్నారు. దారి విషయమై ఇరువురి మధ్య వివాదం తలెత్తింది. దీంతో వారిద్దరు లోకయుక్తలో ఫిర్యాదు చేశారు. నిబంధనల మేరకు నడుచుకోవాలని లోకాయుక్త ఉత్తర్వులు జారీ చేసింది. కట్టడాలు కూల్చివేసే క్రమంలో బానోతు చక్రు అందుబాటులో లేనందున ఆ నిర్మాణాన్ని తర్వాత కూల్చివేస్తామని తోట రామస్వామికి అధికారులు తెలిపారు. దాంతో రామస్వామి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ లోకయుక్త ఆదేశాల మేరకు ఇరువురి నిర్మాణాలు ఒకేసారి కూల్చివేయాలని ఆందోళనకు దిగి పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. చక్రుకు మరోసారి నోటీసు ఇచ్చి ఒకవేళ స్పందించకుంటే స్థానికంగా పంచనామా నిర్వహించి ఆ కట్టడాన్ని కూడా తొలగిస్తామని అధికారులు చెప్పారు.

దీక్షల కరపత్రాల ఆవిష్కరణ

కేయూ క్యాంపస్: జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఈనెల 7, 8, 9వ తేదీల్లో ఢిల్లీలో నిర్వహించనున్న సామాజిక చైతన్య దీక్షలను విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు ఉపాధ్యక్షుడు మన్నె బాబురావు పిలుపునిచ్చారు. ఈమేరకు కాకతీయ యూనివర్సిటీలోని దూరవిద్య కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కేయూ ఆల్‌మాల స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడారు.

పదవీ విరమణ పొందిన వారికి సన్మానం



హన్మకొండ అర్బన్: ఉద్యోగులను సన్మానిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య, తదితరులు



భవానీప్రసాద్‌ను సన్మానిస్తున్న రిజిస్ట్రార్, తదితరులు



బల్దియా ప్రధాన కార్యాలయంలో..



హెచ్‌ఎం శ్రీధర్ దంపతులను సన్మానిస్తూ..



కానిస్టేబుల్‌ను సన్మానిస్తున్న సీఐ, సిబ్బంది

హన్మకొండ అర్బన్: జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఉద్యోగులు దేచరాజు వెంకట మనోహర్‌రావు (సీనియర్ అసిస్టెంట్), ముహ్మద్ యాకూబ్ పాషా (జమేదార్), ఆవుల బాలయ్య (కుక్)ను హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డీఆర్‌ఓ గణేష్, జిల్లా అధికారుల సంఘం అధ్యక్షుడు రామిరెడ్డి, టీజీఓ నాయకుడు జగన్‌మోహన్‌రావు, టీఎన్జీవోస్ నాయకుడు రాజేందర్ పాల్గొన్నారు.

కేయూ క్యాంపస్‌లో..

కేయూ క్యాంపస్: ఉద్యోగ విరమణ ఉద్యోగుల అంకితభావం, క్రమశిక్షణ, పట్టుదలను నేటితరం ఉద్యోగులు నేర్చుకోవాలని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి సూచించారు. కేయూలో ఉద్యోగ విరమణ పొందిన ఇంజనీర్ భవానిప్రసాద్, సీనియర్ కేర్‌టేకర్ సయ్యద్ తాజొద్దీన్ వీడ్కోలు సమావేశాన్ని సెనెట్‌హాల్‌లో బుధవారం నిర్వహించారు. అనంతరం భవానిప్రసాద్, సయ్యద్ తాజొద్దీన్ పలువురు సన్మానించారు. కార్యక్రమంలో కేయూ ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య, సోషల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ మనోహర్, యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేష్‌లాల్, కేయూ అభివృద్ధి అధికారి ప్రొఫెసర్ వాసుదేవరెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజం

వరంగల్ అర్బన్: ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజం అని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బల్దియాలో పారిశుద్ధ్య సిబ్బందిగా దీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన మైదం సరోజ, మేకల సాయిలును బల్దియా జేఏసీ ఆధ్వర్యంలో కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ అడిషనల్ కమిషనర్ కృష్ణారెడ్డి, బయాలజిస్ట్ మాధవరెడ్డి, సూపరింటెండెంట్లు బాకం సంతోష్, ఆనంద్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే డ్రైవర్ ప్రభాకర్‌కు సన్మానం

కాజీపేట రూరల్: కాజీపేట బాపూజీనగర్‌కు చెందిన రైల్వే లోకో పైలట్ పిల్లి ప్రభాకర్ పదవీ విరమణ కార్యక్రమం మడికొండలోని ఓ గార్డెన్‌లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను పలువురు కాంగ్రెస్, రైల్వే నాయకులు, డ్రైవర్లు పాల్గొని సన్మానించారు. కార్యక్రమంలో ఇమ్మడి బాబు, సందెల విజయ్‌కుమార్, సత్యవరం మధుకర్, వంశీ, రైల్వే నాయకులు బర్ల వెంకటేశ్వర్లు, మాతంగి దేవదాసు, వెంకటస్వామి, కుమార్, వీరందర్, డ్రైవర్లు పాల్గొన్నారు.

హెచ్‌ఎం శ్రీధర్‌కు..

కాశిబుగ్గ: 35వ డివిజన్ శివనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న కొమ్మోజు శ్రీధర్ బుధవారం పదవీ విరమణ చేశారు. ఈమేరకు శివనగర్ రామాలయ ఫంక్షన్ హాల్‌లో బుధవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి హెచ్‌ఎం శ్రీధర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ విజయ్‌కుమార్, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు ..

కాజీపేట: మూడున్నర దశాబ్దాలుగా ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా పనిచేసి పదవీ విరమణ చేసిన ఏదులాపురం వెంకట నారాయణను కాజీపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో సీఐ చంద్రమోహన్, సిబ్బంది బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో ఖలీల్, కోటిలింగం, రవీందర్, లాలయ్య, రషీద్, వీరమల్లు, ఆయుబ్, శివాని, పృథ్వీ పాల్గొన్నారు.